ప్రజాశక్తి

గురువారం 18 ఏప్రిల్ 2024 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే..

రాజ్యాంగానికే ప్రమాదం


- జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు
- మతోన్మాద శక్తులతో అంటకాగుతున్న వారికి బుద్ధి చెప్పాలి..
- ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

2029లో జమిలి ఎన్నికలు తెస్తామని బిజెపి చెబుతోంది.. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులాంటిది.. పదేళ్ల కాలంలో బిజెపి రాజ్యాంగంలోని అనేక అంశాలకు తిలోదకాలు ఇచ్చింది. మరలా అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగం ప్రమాదంలో పడే పరిస్థితి వస్తుంది..' అని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం..ప్రజాస్వామ్య వ్యవస్థ..ఎన్నికలు' అనే అంశంపై బుధవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో సదస్సు జరిగింది. సదస్సుకు సిఐటియు నాయకులు దామా శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గత పదేళ్ల బిజెపి పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసమయ్యాయని చెప్పారు. ఒక్క ఎమ్మెల్యే లేని బిజెపికి ఆంధ్రరాష్ట్రంలో వందశాతం ఓట్లు అనుకూలంగా రావడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తీసుకు వచ్చి దేశ సంపదను దోచేస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తున్నా ఎవరూ నోరుమెదపని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ విధానం ఎన్నికల్లో పోవాలంటే ▶ 2లో

నామినేషన్లకు వేళాయె..

- నోటిఫికేషన్ జారీ చేయనున్న కలెక్టర్లు
- తొలి రోజున మాగుంట, బూచేపల్లి సిద్ధం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎన్నికల ప్రక్రియ మొదలైంది. గురువారం నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలుకానుంది. ప్రకాశం కలెక్టర్ దినేష్‌కుమార్, బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాషా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. వెంటనే నామినేషన్ల స్వీకరణ మొదలవుతోంది. ఇందుకోసం నియోజకవర్గాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. వైసిపి, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీల నుంచి అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సన్నాహాల్లో ఉన్నారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరిస్తారు. తొలిరోజున ఉమ్మడి ప్రకాశంలో ఒంగోలు తెలుగుదేశం పార్లమెంటు అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి, దర్శిలో వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

మిగతా అభ్యర్థులూ ఎక్కువశాతం మంది 19వ తేదీన, 22వ తేదీన కొందరు నామినేషన్లు వేయాలని ముహూర్తం నిర్ణయించుకున్నారు. 24న మరికొందరు వేయనున్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు గ్రామాల నుంచి పార్టీ శ్రేణులను సమీకరించి ర్యాలీలు ఏర్పాటు చేస్తున్నారు. తొలిరోజునే హంగామా కనిపించాలనే భావనతో గట్టి ఏర్పాట్లలో ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియే కీలకంగా భావిస్తారు. ఆరంభం అదిరిందనే ప్రచారం తెచ్చుకునే యత్నాల్లో ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియ అభ్యర్థులకు తొలి భారీ ఖర్చుగా ఉంటుంది. గ్రామాల నుంచి సమీకరణ పెద్ద ఎజెండాగా ఉంటుంది. ర్యాలీలతో వెళ్లి నామినేషన్లు వేయడం ఆనవాయితీ. ఇప్పుడూ ఇదే తరహా వ్యూహాల్లో ఉన్నారు. బుధవారం నాడు శ్రీరామనవమి కావడంతో ఎక్కువ మంది అభ్యర్థులు శ్రీరాముని కళ్యాణ ▶ 2లో

నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభం కానున్న నామినేషన్ ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి ▶ 2లో

నిండని తాగునీటి చెరువులు..

- పల్నాడులోనే నిలిచిపోయిన సాగర్ నీరు
- వాడుకకు కూడా నీరు లేక ప్రజల ఇక్కట్లు



నీరు లేక ఎండిపోయిన ఇంకొల్లు మండలంలోని చింతలపాలెం చెరువు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. గ్రామాల్లోని చెరువులు ఎండిపోయాయి. ప్రజానీకం తాగునీటితో పాటు వాడుకకు కూడా నీరు దొరక్క.. మూగజీవాలకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూసేందు కోసం జిల్లా పరిధిలో నాగార్జునసాగర్ కాల్వల కింద ఉన్న 131 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడానికి 0.443 టీఎంసీల నీరు విడుదలవుతున్నట్లు అధికారులు చెప్పారు. కృష్ణా, పశ్చిమ డెల్టా కింద కొమ్మమూరు కాలువ పరిధిలో ఉన్న 52 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపడానికి 0.16 టిఎంసీల నీరు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఈ నెల 8న సాగర్ నుంచి నీటి విడుదల జరిగింది. ఈ సాగర్ నీరు జిల్లాలోని అద్దంకి బ్రాంచ్ కెనాల్ నుంచి నూతలపాడు, ద్రోణాదుల, కోటపాడు, బొప్పేపల్లి కాలువల ద్వారా తాగునీటి చెరువులకు చేరాల్సి ఉంది. ఈ సాగర్ నీరు జిల్లాలోని దిగువ ప్రాంతాలకు రావాలంటే అద్దంకి బ్రాంచ్ కెనాల్ 18వ మైలురాయి వద్ద నుంచి దిగువలకు 800 క్యూసెక్కుల మేర నీటి విడుదల జరగాలి. కానీ 8న సాగర్ కెనాల్‌కు నీటి విడుదల జరిగిన మూడు రోజుల తరువాత మాత్రమే అద్దంకి బ్రాంచ్ కెనాల్ వరకు నీరు వచ్చాయి. అది కూడా 300 క్యూసెక్కుల వరకు మాత్రమే రెండు రోజులు నీరు వచ్చింది. బుధవారం అయితే 250 క్యూసెక్కుల నీరు మాత్రమే వచ్చింది. ఈ కారణంగా దిగువనున్న సాగర్ మేజర్, మైనర్ కాలువలకు సరిపడా నీటిమట్టం వచ్చిన పరిస్థితి లేదు. యద్దనపూడి మండలంలో 15 చెరువులు ఉంటే పూనూరు, తునుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం చెరువులకు కొద్దిగా నీరు చేరింది. మిగతా చెరువులకు నీరు చేరలేదు. ఇంకొల్లు, పర్చూరు మండలాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు అరకొరగా నీరు రావడంతో దిగువనున్న కాలువకు ముందు ఉన్న కొన్ని చెరువులకు మాత్రమే నీరు చేరింది. దిగువన ఉన్న తాగునీటి చెరువులకు నీరు రాలేదు.

అద్దంకి బ్రాంచ్ కెనాల్‌కు ఎగువన పల్నాడు జిల్లా పరిధిలోనే సాగర్ నీరు వాడుకొని దిగువకు సరిపడా నీటి విడుదల జరగనందున జిల్లాలో ఉన్న అత్యధిక భాగం చెరువులకు సాగర్ జలాలు చేరలేదు. కాగా 18వ తేదీ వరకే సాగర్ కాలువ ద్వారా దిగువకు నీటి విడుదల ఉంటుందని అధికారులు ముందుగానే ప్రకటించారు. సాగర్‌కు విడుదలయిన నీటిని నకిరేకల్ లాకుల వద్దనే అడ్డుకుని ఎగువ ప్రాంతంలోని పల్నాడు జిల్లా చెరువులకు నీటిని మళ్లించుకోవడంతో బాపట్ల, ప్రకాశం జిల్లాల మంచినీటి చెరువులకు సాగర్ నీరు చేరని పరిస్థితి తలెత్తింది. ముందుగా ▶ 2లో

ఎన్నికల విధులు

నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

- ఎన్నికలు సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు
- చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు
- పోలీస్ అధికారులకు ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆదేశం



మాట్లాడుతున్న ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల నియమనిబంధనలు అనుగుణంగా విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని గుంటూరు రేంజ్ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి పోలీస్ అధికారులకు ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఎన్నికల కోడ్ అమలు, పాటించాల్సిన నియమాలు, పోలీస్ శాఖ తరపున చేపట్టాల్సిన చర్యలపై గుంటూరు రేంజ్ ఐజి పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రకాశం జిల్లాలో అసెంబ్లీ/పార్లమెంట్ నియోజకవర్గాలు, మండలాలు, పోలింగ్ ప్రాంతాలు, పోలింగ్ స్టేషన్లు, చెక్ పోస్టుల వివరాలు ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తీసుకుంటున్న చర్యలను ఐజికి జిల్లా ఎస్పి గరుడ్ సుమిత్ సునీల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా పక్కా ప్రణాళితో అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల్లో నగదు, మద్యం, ఇతర ప్రలోభ వస్తువుల సరఫరాకు అడ్డుకట్ట వేసేలా చెక్ పోస్టుల వద్ద నిరంతర వాహన తనిఖీలు చేయాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎన్నికలలో అక్రమాలపై కఠినంగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ ఈనెల 18 నుండి 25 వరకు జరగనుండటంతో ఎన్నికల నియమావళి ప్రకారం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వచ్చే ముఖ్యమైన ▶ 2లో

నామినేషన్లకు వేళాయె..

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొందరు నేతలు ఇళ్ల వద్దనే కళ్యాణాలు జరిపించారు. భోజనాలు పెట్టారు. ఏది చేసినా ఎన్నికల్లో గెలుపు కోసమే అన్నట్లుగా కనిపిస్తోంది. గత నెలలో షెడ్యూల్ ప్రకటించాక అప్పటినుంచీ కోడ్ అమలులో ఉంది. చాలా రోజులు గడువు ఉందనే భావన మొదల్లో ఉంది. గత పదిరోజులుగా అభ్యర్థులు వేగం పెంచారు. నియోజకవర్గాల్లో సమ్మేళనాల పేరుతో విందులు ఏర్పాటు చేస్తున్నారు. వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి నిత్యం ఇదే పనిలో ఉన్నారు. ఇదే ఆయన ఎన్నికల ప్రచారంగా మారింది. మిగతా అభ్యర్థులూ ఏదో తరహా సమ్మేళనాలు పెడుతున్నారు ఇక మద్యం ఏరులై పారుతోంది. సభలకు తరలింపులు కొనసాగుతున్నాయి. అధినేతలు పాల్గొన్న సభలు, యాత్రలకు జనాన్ని పెద్దఎత్తున తరలించారు. అందరికీ డబ్బులు ఇచ్చే తీసుకుపోయారు. ఇప్పుడు ప్రచారం చేసే కార్యకర్తలకూ ఇవ్వక తప్పడం లేదు. అభ్యర్థులు గానీ, వారి కుటుంబీకులు పాల్గొనే ప్రచార కార్యక్రమాల్లో మహిళలను కూలికి తరలించి ఆర్భాటంగా చూపుతున్నారు. ఒక పూటకు రూ.300 ఇస్తున్నారు. లేకుంటే ఎవరూ స్వచ్ఛందంగా రావడం లేదు. నామినేషన్ల వేళ నియోజకవర్గాల్లో ముమ్మర ప్రచారాల్లోకి పోనున్నారు. ఇప్పటికే ముందుగా ఖరారైన అభ్యర్థులు ఒక దశ ప్రచారం ముగించారు. ముందు గ్రామాల్లో తిరిగారు. ముఖ్యనేతలతో మంతనాలు సాగించారు. గ్రామాల్లో బలాబలాలపై అంచనాలకు వచ్చారు. ఎవరు ఎటువైపు ఉన్నారనే సమాచారం సేకరించారు. అసంతృప్తి నేతలను బుజ్జగించే పనుల్లో ఇప్పటికీ ఉన్నారు. చేరికలు జోరుగా సాగుతున్నాయి. ఎంత మార్జిన్‌లో ఉన్నామనే అంచనాలు వేసుకుంటున్నారు. గెలుపునకు ఎంత దూరంలో ఉన్నాం? ఓటమికి ఎంత లోటులో ఉన్నాం? అనే అంచనాల్లో ఎవరికివారే ఉన్నారు. అందరూ గెలుపుపై ధీమాలో ఉన్నా వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు అధిష్టానాలు అభ్యర్థులకు చేరవేస్తున్నాయి. అధిగమించాల్సిన పరిస్థితులపై గైడెన్స్ వస్తోంది. ఏదేమైనప్పటికీ గురువారం నుంచి అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. నియోజకవర్గాల్లో ఎన్నికల వేడి మరింత పెరగనుంది.

ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

(మొదటిపేజీ తరువాయి)

వివిఐపిలకు భద్రతా ఏర్పాట్లను, అందుకు తగిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. తగిన బందోబస్తును ఏర్పాటు చేయాలని, ప్రకాశం జిల్లాలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లపై క్షుణ్ణంగా చర్చించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ల సందర్శించాలని, అక్కడ ప్రణాళికాబద్ధమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, తగిన మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో జిల్లా ఎన్నిక మేనేజ్‌మెంట్ ప్రణాళిక ప్రకారం పటిష్ట బందోబస్తు, కేంద్ర సాయుధ బలగాల మోహరింపుతో భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పెట్రోలింగ్ చెయ్యాలన్నారు ఎన్నికల్లో శాంతికి విఘాతం కలిగించే ట్రబుల్ మాంగర్స్, గత ఎన్నికల ఎలక్టోరల్ అఫెండర్లు, శారీరక/ భౌతిక దాడి చేసిన వారు, నేర చరిత కలిగిన వారిని బైండోవర్ చేయాలన్నారు. బైండ్ ఓవర్ ఉల్లంఘించి మరలా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను పాటించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలకు తీసుకుంటామని ఆయన అధికారులను హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్, అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అదనపు ఎస్‌పి (క్రైమ్) యస్.వి. శ్రీధర్ రావు, ఏఆర్ ఏఎస్‌పి అశోక్ బాబు, డిఎస్‌పిలు కిషోర్ బాబు, రామరాజు, అశోక్ వర్ధన్, సిహెచ్ శ్రీనివాసరావు, ట్రైనీ డిఎస్‌పి షేక్ షహబాజ్, ఏఆర్ డిఎస్‌పి చంద్రశేఖర్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా..

కనిపించని అధికారులు

ప్రజాశక్తి-పామూరు

మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు అధికారులు ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ, సమయానికి డ్యూటీకి హాజరు కాకపోవటంతో ప్రజలు కార్యాలయం చుట్టూ తిరిగి వెళుతున్నారు. గత ఐదు నెలల నుంచి తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతూ పనులు కావడం లేదని దోబగుంట్ల మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో, తహశీల్దారు, ప్రభుత్వ వైద్యశాల, వెలుగు, విద్యుత్ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వ వైద్యశాలలో సుమారు ఏడుగురు వైద్య అధికారులు ఉన్నారు. ఇటీవల వైద్యశాలలో ఒక్క డాక్టర్ కూడా హాస్పటల్‌లో లేకపోవడం పామూరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. చిన్న వైద్యానికి కూడా కందుకూరు లేక ఒంగోలు హాస్పటల్‌కు పంపుతున్నారు. పేషెంట్ ఒంగోలుకు వెళితే చిన్న సమస్యకు ఇంత దూరం రావాల్సిన అవసరం లేదని ఒంగోలు డాక్టర్లు చెబుతున్నారు. ప్రతి కార్యాలయంలో సగం మంది అధికారులు సమయపాలన పాటించకపోవడంతో అధికారుల మధ్యన మనస్పర్ధలు ఏర్పడుతున్నాయి. ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటూ పామూరులో ఉద్యోగం చేస్తున్నారు. ప్రజలు కార్యాలయం వద్దకు రావాలంటే ఆటోకు రానుపోను 60 రూపాయలు ఖర్చు అవుతుందని, అధికారులు లేకపోవడంతో తిరిగి ఇంటికి వెళ్లాలంటే బాధగా ఉంటుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలు దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రాజ్యాంగానికే ప్రమాదం..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణలో కొన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీలను రాజ్యాంగంలో చేర్చి రాజ్యాంగ సవరణ చేసి ధనప్రభావం నివారణకు కొన్ని ఎన్నికల సంస్కరణలు చేస్తే అంబేద్కర్ ఆశించిన ప్రజాస్వామ్య విధానానికి కొంత స్వాంతన చేకూరుతోందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతిపాదించిన మౌళిక లక్షణాలు ప్రజ్వరిల్లాలంటే ఎన్నికల విధానంలో మార్పు అనివార్యమని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులకు అనుకూలంగా ప్రజలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, మతోన్మాద శక్తులతో అంటకాగుతున్న వారికి బుద్దిచెబుతూ రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజలు ఎన్నికల్లో విజ్ఞతతో తమ తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం రమేష్, జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, పి కల్పన, ఆల్ పెన్షనర్స్ అసోషియేషన్ నాయకులు శేషయ్య, జెవివి జిల్లా కార్యదర్శి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిండని తాగునీటి చెరువులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించినట్లు నేటితో నీటి విడుదల నిలుపుదల చేస్తే జిల్లాలోని 100కు పైగా చెరువులకు సాగర్ నీరు చేరని దుస్థితి తలెత్తుతుంది. ప్రధానంగా జిల్లాలోని పర్చూరు, ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు మండలాలలోని చెరువులతో పాటు అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లోని మంచినీటి చెరువులకు సాగర్ జలాలు చేరలేదు. ఈ ప్రాంతాల్లోని ప్రజలకు గ్రామాలో ఉన్న బావుల నుంచే తాగునీరు లభిస్తుంది.గ్రామాల్లో ఉన్న చెరువుల్లో నీరు సమృద్ధిగా ఉంటేనే భూగర్భ జలాలు చేరి బావుల్లో నీరు ఉంటుంది. గ్రామ చెరువుల్లోని నీరు పూర్తిగా ఎండిపోవడం లేదా అడుగంటడం వల్ల బావుల్లోని నీరు కూడా దిగువకు వెళ్ళి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సాగర్ జలాలు చెరువులకు చేరే ఆశలు అడుగంటడంతో ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు. ఎండలు పెరిగిపోయి సకాలంలో వర్షాలు పడకపోతే చెరువుల్లో కొద్దిపాటిగా ఉన్న నీరు కూడా ఆవిరి అయిపోతే రానున్న రోజుల్లో తాగునీటితో పాటు వాడుకకు కూడా నీరు లభించక ప్రజలు తీవ్రస్థాయిలో ఇబ్బందులు అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సాగర్ కాలువ ఎగువ భాగం నుంచి జిల్లా అవసరాల మేరకు మరిన్ని రోజులు చెరువులు నింపుకునేందుకు నీరు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పటిష్ఠంగా, సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బంది ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు ఉదయం 10 గంటల లోపు కార్యాలయ విధులకు హాజరయ్యేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో వున్న వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిబ్బంది ఈ సమయాన్ని ఖచ్చితంగా పాటిస్తూ వారి వారి గుర్తింపు కార్డులతో విధులకు హాజరై జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. రాజకీయ ప్రకటనల ప్రసారం నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుంచి ముందస్తు అనుమతి కోసం వచ్చే వారు నామినేషన్స్ స్వీకరణ రోజుల్లో మధ్యాహ్నం 3 గంటల తరువాత రావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్ తెలిపారు.



టిడిపిలో చేరుతున్న చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు

తెలుగుదేశంలో చేరిక

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలంలో వైసిపికి షాక్ తగిలింది. మండలంలోని నల్లగుంట్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లరెడ్డి వైసిపికి గుడ్‌బై చెప్పారు. టిడిపి మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, టిడిపి గిద్దలూరు అసెంబ్లీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలతో సహా టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టిడిపి కండువాలు కప్పి వారందరినీ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నల్లగుంట్ల ఎంపిటీసీ చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో అశోక్‌రెడ్డి విజయం తథ్యమని, మండలంలో వారికి భారీ మెజార్టీ వచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. టిడిపి కొమరోలు మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరోలు మండలంలో టిడిపికి మంచి మెజార్టీ తీసుకువస్తామని చెప్పారు. చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి చేరికతో పార్టీకి మరింత బలం చేకూరిందని భావిస్తున్నా నన్నారు. ఇదే తరహాలో కొమరోలు మండల ప్రజల మనసు కూడా గెలుచుకుని వారందరికీ టిడిపి సూపర్ సిక్స్ పథకాలను వివరించి టిడిపికి ఓటు వేసే విధంగా ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టిడిపిలో చేరిన ఎద్దుల సుబ్బా రెడ్డి, ఖాసీంపీరా, మందా అశోక్, బోయిళ్ళ శిఖామణి, తక్కెళ్ల సురేష్, సుధాకర్, గౌరీ దాస్, జామ్సన్, శేఖర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ స్టాలిన్‌కు సతీవియోగం

ప్రజాశక్తి-చీరాల

చీరాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కూరపాటి స్టాలిన్ సతీమణి కూరపాటి సుజాత(50) బుధవారం హఠాన్మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న చీరాల మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్, స్టాలిన్ పరామర్శించి సుజాతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని, స్టాలిన్‌కు తాము అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.



ఎరిక్షన్‌బాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న ప్రజలు

50 కుటుంబాలు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలో 50 కుటుంబాల వారు బుధవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వీరభద్రాపురం పంచాయతీ పరిధిలోని బిళ్లగొంది, పోతురాజుపెంట, గౌతం బుద్దుని కాలనీ నుంచి 3వ వార్డు మెంబర్ బొమ్మనబోయిన బాల గురవయ్య, మాజీ 2వ వార్డు మెంబర్ వేముల మసయ్య, 3వ వార్డు మెంబర్ కంచర్ల వెంకటేశ్వర్లుతో సహా 50 వైసిపి కుటుంబాల వారు టిడిపిలో చేరిన వారిలో బుధవారం వారికి ఎరిక్షన్‌బాబు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఎరిక్షన్ బాబుపై ఉన్న నమ్మకంతో తమ గ్రామ అభివృద్ధి టిడిపితో సాధ్యమని అందుకే తాము టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ టిడిపిలో తగిన గుర్తింపు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, పాలడుగు వెంకట కోటయ్య, బోడా చెన్న వీరయ్య, శ్రీశైలపతినాయుడు, షేక్ మస్తాన్‌వలి, దొంతా వెంకట్రావుగౌడ, తోటా మహేష్ నాయుడు, చేదూరి కిశోర్, ఒంగోలు ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం


ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఏపీ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఆర్ నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న 5,6,7,8 తరగతులకు ఎపిఆర్ఎస్ సెట్-2024 ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు జరుగుతుందన్నారు. కళాశాలలకు ఎపిఆర్‌జెసి అండ్ డిసి సెట్-2024 మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు https://aprs.apcfss.in వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. హాల్ టికెట్లు పోస్ట్ ద్వారా పంపబడవు. అభ్యర్థులు హాల్ టికెట్లతో తమకు కేటాయించిన పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని తెలియజేశారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి : ఆర్ఓ

ప్రజాశక్తి-దర్శి

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని దర్శి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లోకేశ్వరరావు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ విడుదల అవుతున్నట్లు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈనెల 25 వరకూ నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చునని తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అతుందన్నారు. నామినేషన్లు వేసేవారు ఓసీ, బీసీలు అయితే రూ.10 వేల డిపాజిట్ చెల్లించాలన్నారు. ఎస్‌సిలు కుల ధ్రువీకరణ పత్రం చూపించి రూ.5వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థితో పాటు నలుగురు కార్యాలయంలోకి రావచ్చన్నారు. ఎన్నికల నిబంధనలను పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు జి.సుజాత, దర్శి మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఓ లోకేశ్వరరావు

కొండపి : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల పక్రియ గురువారం నుంచి ప్రారంభమవుతుందని ఎన్నికల రిటన్నింగ్ అధికారి కుమార్ తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. అనంతరం ఆర్ఓ విలేకర్ల మాట్లాడారు. గురువారం నుంచి ఈనెల వరకూ నామినేషన్ల స్వీకరిస్తారని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ తహశీల్దారు కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌పి సుమిత్ సునీల్

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-దర్శి

ముండ్లమూరు మండలం లక్ష్మీ నగర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 243 కేసుల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ప్రకాశం జిల్లా ఎస్‌పి గరుడ సుమిత్ సునీల్ తెలిపారు. దర్శిలోని ఎస్ఇబి కార్యాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. లక్ష్మీనగర్‌లో మద్యం బాటిళ్లు నిల్వ ఉంచినట్లు అందిన సమాచారం మేరకు ఎస్ఇబి సిఐ సుందరరామయ్య ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించి మద్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరు వ్యక్తులకు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.వారి వద్ద మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా మద్యం నిల్వ ఉంచితే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి నాగేశ్వరరావు, డిఎస్‌పి టి. అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఎస్ఇబి సిఐ సుందర్రామయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

శింగరాయకొండ : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా టంగుటూరులోని పోతుల చెంచయ్య కాలనీలో అగ్ని ప్రమాదాల నివారణపై మహిళలకు బుధవారం అవగాహన కల్పించారు. అ సందర్భంగా టంగుటూరు అగ్నిమాపక కేంద్రం అధికారి ఆఫీసర్ రమణారెడ్డి అగ్నిమాపక వారోత్సవాల గురించి వివరించారు. అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బంగారుబాబు, వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కొండపి : స్థానిక టంగుటూరు రోడ్డులోని భారత్ పెట్రోల్ బంకు, హెచ్‌పి గ్యాస్ గోడౌన్లు వద్ద అగ్ని ప్రమాదాల నివారణపై బుధవారం బుధవారం కల్పించారు.ఈ కార్యక్రమంలో కొండపి అగ్నిమాప కేంద్రం ఇన్‌ఛార్జి అధికారి వెంకటరావు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

పామూరు : మండల పరిధిలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం, జంగాలపల్లె, ఎస్‌సి కాలనీలకు చెందిన 48 కుటుంబా వారు టిడిపిలో చేరారు. ఎఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపిటిసి చెనికల పెదమాల కొండయ్య, మాజీ సర్పంచి మానం గురవయ్య, మాజీ ఉపసర్పంచి అద్దంకి బాలనాగయ్య, దారపనేని చిన్న చెన్నయ్య, తిరువీధి కేశవ, దారపనేని రాజేంద్ర, మిరియం సుబ్బరాయుడు, నాగినేని రమేష్, గడిపూటి వెంకటేశ్వర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

తాటాకుల పందిరి దగ్ధం

ఇంకొల్లు : శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి ఏర్పాటు చేసిన తాటాకుల పందిరి, వివిధ రకాల వస్తువులు దగ్ధమయ్యాయి. దీంతో సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఈ ఘటన బుధవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... శ్రీరామనవమి పండుగ సందర్భంగా చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో హరిహర ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు సోమ, మంగళవారం పూర్తి చేశారు. మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు యువకులు పనులు పూర్తి చేసి తమ గహాలకు వెళ్లారు. బుధవారం తెల్లవారు జామున ఆలయలంలో ఏర్పాటు చేసిన పందిళ్ల నుంచి పొగ రావడాన్ని గురించిన స్థానికులు సమితి సభ్యులు, అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం అందించారు.అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చే సరికే పందిళ్లు, అలంకరణ వస్తువులు, కుర్చీలు తదితర సామగ్రి కాలి బూడిదైంది. పదిళ్లు,సామగ్రి బూడిద కావడంతో నిర్వాహక సభ్యులు గ్రామస్తులు నిరాశ చెందారు. చివరకూ చెన్నకేశవ స్వామి కల్యాణ మండపంలో సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అనంతరం నాలుగు వేల మందికి అన్నదానం చేశారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ప్రజాశక్తి -కనిగిరి

కనిగిరి పట్టణంలోని బొడ్డు చావిడి వద్ద ఉన్న శ్రీ సీతారాముల వారి దేవస్థానం లో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణం సందర్భంగా రాములవారికి, సీతమ్మ వారికి టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మనోహర్ రావు, దేవస్థానం అధ్యక్షుడు బచ్చు వెంగయ్య ప్రధాన కార్యదర్శి వాగిచెర్ల వెంకటేశ్వర్లు, కొలిపర్తి మారుతీ కుమార్, అద్దంకి రంగరమేష్, గోనుగుంట పవన్ కుమార్, విశ్వనాథుని వంశీ, కొప్పరపు సత్యాలు, వోలేటి చిన్న, కోట సురేష్ కుమార్, పైడిమర్రి సత్యనారాయణ, కోట సుధారాణి, పాల్గొన్నారు



స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని పలుగ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పుగుండూరులోని రజక, ఆర్యవైశ్య, శాలివాహన రామమందిరాల్లో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఉప్పుగుండూరు కమ్మవారి శ్రీరామ మందిరంలో ఏడు జతల దంపతులతో పూజారి శ్రీనివాసరావు సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిదంగా చదలవాడలోని శ్రీరఘనాయక దేవస్థానంలో ఇఓ దొంతా అనిల్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు.



మద్దిపాడులో పూజలు నిర్వహిస్తున్న విజయకుమార్

శింగరాయకొండ : గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు కోటేశ్వరరావు సెక్రెటరీ మునగనూరి కృష్ణ ప్రసాద్, కొత్తూరు శ్రీరంగనాయకులు, గొల్ల కిరణ్ పాల్గొన్నారు.

మద్దిపాడు : మండల పరిధిలోని సీతారామపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీరామ సీతా సమేత ఆంజనేయ స్వామి ఆలయం వద్ద మారెళ్ళ మారుతీరావు ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్.విజయకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు జయంత్ బాబు, సర్పంచి మండవ శివానందరావు, గోపి, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న మెడికల్ దుకాణం

మెడికల్ షాపు దగ్ధం

ప్రజాశక్తి-కొమరోలు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఓ మెడికల్ దుకాణం దగ్ధమైంది. ఈ ఘటన కొమరోలు పట్టణంలోని ఎస్‌బిఐ వీధిలోని పోలేపల్లి పెద్దరంగయ్య ఇంటిలో బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో పోలేపల్లి పెద్ద రంగయ్య నివాస గృహం, అందులోని మెడికల్ షాపు కాలిపోయాయి. మెడికల్ షాపు షట్టర్‌కు రిపేరులో భాగంగా వెల్డింగ్ పని చేస్తున్న సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయినట్లు షాపు యజమాని పెద్ద రంగయ్య తెలిపారు. దీంతో మంటలు చెలరేగి ఇంట్లోని సామగ్రి, మెడిసిన్ పూర్తిగా కాలి బూడిదైనట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.6 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు ఆస్థి బాధితుడు పెద్ద రంగయ్య తెలిపాడు.

నీటి కుంటలో పడి వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-చీరాల

బహిర్భూమి కోసం వెళ్లిన వృద్ధుడు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి మృతి చెందాడు. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని విజయనగర కాలనీ చెందిన మోటూరి జయరావు (60) బహిర్భూమి కోసమని బుధవారం కుంట వద్దకు వెళ్లాడు. ప్రమాద వశాత్తు జారీ నీటిలో పడిపోవడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. నీటికుంటలో వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని కుంట నుంచి బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.



మృతిచెందిన జయరావు

విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ ప్రసాద్ అభినందించారు. జూనియర్ ఇంటర్‌లో వి.అక్షయ 429 , కె.తిరువతమ్మ 429, కె. దివ్య 323 , ఎస్. నందిని 313, బి.అమూల్య 265, వి.వైష్ణవి 237 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో వి.శిరీష 645 , జి.ఇస్తేర్ రాణి 577 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలలోనే బాలికల జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిలను ఆధ్యాపక బందం ఎం.సురేష్‌బాబు, డి.రామారావు, బుర్ల సుధాకర్‌రెడ్డి, వి.ముసలయ్య, కె.వెంకటేశ్వర్లు అభినందించారు.



విద్యార్థినులను అభినందిస్తున్న అధ్యాపకులు



పాలపర్తి తిరుపతయ్య దంపతులకు సన్మానం

ఆదర్శ ఉపాధ్యాయుడు తిరుపతయ్య

ప్రజాశక్తి- పంగులూరు

భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తిలో నిజాయితీ, దృఢ సంకల్పంతో పనిచేసిన ఆదర్శ ఉపాధ్యాయుడు పాలపర్తి తిరుపతయ్య మాస్టరని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు. మండలంలోని కొండ మంజులూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాలపర్తి తిరుపతయ్య దంపతుల సన్మాన సభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. మే నెలాఖరుకు పదవి విరమణ చేయనున్న సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, బివి రత్నం మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించటంలో తిరుపతయ్య నిజాయితీ, నిబద్ధత తోటి ఉపాధ్యాయులకు ఆదర్శమని అన్నారు. తన సొంత డబ్బులతో వాలంటీర్లను కూడా పెట్టుకుని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా విద్యాబోధన కొనసాగించారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఏదో ఒక రోజు పదవీ విరమణ తప్పదని అయితే సర్వీసులో ఉన్న కాలంలో ఎలా పనిచేశామనేదే ముఖ్యమని అన్నారు. తిరుపతయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు ఏడుకొండలు, యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు టివి నరసింహారావు, బత్తుల సుబ్బారావు, నాయకులు రవిచంద్ర, దుర్గాప్రసాద్, ఎపిటిఎఫ్ నాయకులు కంకణాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బహుమతి అందిస్తున్న శ్రీనివాసరావు

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - బాపట్ల

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐద్వా సహకారంతో మోటూరు ఉదయం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన, కథ చెబుదాం పోటీల్లో విజేతలకు బుధవారం బహుమతులు పంపిణీ చేశారు. వ్యాసరచన పోటీల్లో ఎ నాగమణి ప్రథమ, ఎం నాగ దివ్య ద్వితీయ, కథ చెబుదాం పోటీల్లో డి తేజస్విని ప్రథమ, బి అనూష ద్వితీయ బహుమతులను అందుకున్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా నాయకులు టి సుభాషిణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్ పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో అశోక్ బాబు, నందిగం సురేష్

వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు మండలం ఇంటూరులో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి అశోక్ బాబు, బాపట్ల ఎంపి అభ్యర్థి నందిగం సురేష్ బుధవారం ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పాలనకు మరో సారి జగన్మోహన్‌రెడ్డిని సిఎంగా గెలిపించుకోవాలని సూచించారు. రాష్ట్ర భవిష్యత్తు, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సిఎం జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగడానికి తమను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చీరాల వైసిపి నాయకులు డాక్టర్ వరికూటి అమృతపాణి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమమే కూటమి అజెండా

అద్దంకి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు



జయహెూ బిసి సభలో అభివాదం చేస్తున్న నాయకులు

బీసీల సంక్షేమమే టిడిపి కూటమి అజెండాని ఎంఎల్ఎ గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం టిడిపి కార్యాలయంలో జరిగిన జయహెూ బీసీ సదస్సులో ఆయన మాట్లాడారు. వెనుకబడిన వర్గాల సమగ్రాభివృద్ధి, పూర్తిస్థాయి సామాజిక న్యాయమే లక్ష్యంగా, బీసీల సంక్షేమమే అజెండాగా పనిచేస్తున్నట్లు చెప్పారు. తాము అధికారంలోకి రాగానే బీసీలకు 50ఏళ్లకే పెన్షన్ అమలు చేస్తామని, పెన్షన్‌ను నెలకు రూ.4వేలకు పెంచుతామని అన్నారు. జగన్‌రెడ్డి పాలనలో 300మందికి పైగా బీసీలు క్రూరంగా హత్యకు గురయ్యా రని అన్నారు. బీసీల రక్షణ కోసం 'ప్రత్యేక రక్షణ చట్టం' తీసుకొస్తామని చెప్పారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం రూ.75వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 34శాతం నుండి 24శాతానికి తగ్గించి 16,800 రాజ్యాంగ బద్ధమైన పదవులను దూరం చేశారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక 34శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని చెప్పారు. రూ.5వేల కోట్లతో 'ఆదరణ' పరికరాలిస్తామని అన్నారు. నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్ షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. నియోజకవర్గాల్లోని రెసిడెన్షియల్ స్కూళ్లను, జూనియర్ కాలేజీ లుగా అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. షరతులు లేకుండా విదేశీ విద్య అమలు చేస్తామని అన్నారు. పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ పునరుద్ధరిస్తామని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో బీసీ సోదరులంతా తమకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

గొట్టిపాటి సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పంగులూరు



టిడిపిలో చేరిన జాగర్లమూడివారిపాలెం దళితులు

మండలంలోని జాగర్లమూడి వారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన 15 కుటుంబాలు ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. వైసీపీకి చెందిన వీరికి ముప్పవరంలోని టిడిపి కార్యాల యంలో అద్దంకి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలగతోటి వెంకటేశ్వర్లు, పూర్ణ, తెలగతోటి సురేష్, తెలగతోటి అబ్రహం, తిరుమల రామాంజనేయులు, తెలగతోటి అదృష్టం, బొమ్మల కాంతారావు, జక్కుల శ్రీనివాసరావు, బత్తుల నాగేశ్వరరావు వైసిపిని వీడి టిడిపిలో చేరారు.

రాజ్యాంగ పరిరక్షణకే ఇండియా వేదిక

ప్రజాశక్తి - పొదిలి



కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సైదా ఎన్నికల ప్రచారం

కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక, నియంతృత్వ పాలనను అంతమొదించి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కాపాడుకునేందుకు ఇండియా వేదిక, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి షేక్ సైదా కోరారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం విస్తృతంగా పర్యటించారు. దేశ ఐక్యత కోసం కాంగ్రెస్‌ను గెలిపించాల్సిన ఆవశ్యకతను వివరించారు. పదేళ్ల బిజెపి, మోడీ పాలనలో దేశం అల్లకల్లోలమైందని అన్నారు. పేదలు మరింత పేదలు అయ్యా రని అననారు. దేశ సంపదను మోడి నలుగురికి అప్పగించే పని చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాలు, అధికారపక్షం మోడీకి తొత్తులుగా మారి రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టారని ఆరోపించారు. మోడి, జగన్ పాలన పోవాలంటే ఇండియా వేదిక బలపరి చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మార్కాపురం జిల్లా సాధనకు కాంగ్రెస్ ప్రతినిధిగా అన్ని రాజకీయ పక్షాలను, ప్రజాసంఘాలను కూడగట్టి 65 రోజులు పాటు నిర్విరా మ పోరాటం చేశానని గుర్తు చేశారు. వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం కాంగ్రెస్ ముందుండి పోరాడిందని అన్నారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువులు, వాగులు, వంకలు కబ్జాకు గురైతే కాంగ్రెస్ ముందుండి పోరాడి 32మంది రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖ అధికారులను, భూ కబ్జాదారులను సస్పెండ్ చేయించి, జైలుకు పంపించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కుంచాల నాగరాజు, సిపిఐ మండల కార్యదర్శి కె వెంకటరత్నం, కాంగ్రెస్ నాయకులు బాబు, సమీర్, ముల్లా, జిలాని, శేఖర్ పాల్గొన్నారు.

రూ.లక్ష కోట్లతో బీసీ సబ్ ప్లాన్

బీసీ సదస్సులో ఎంఎల్ఎ ఏలూరి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్



మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి

తెలుగు వారి ఆత్మగౌరవం చాటి చెప్పేందుకు పుట్టిన పార్టీ తెలుగుదేశమని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానికంగా జరిగిన జయహెూ బిసి సదస్సుకు బాపట్ల ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఆది నుంచి బీసీలు టిడిపితోనే ఉన్నారని తెలిపారు. ఎన్నో కుట్రలు, కుతంత్రాలు, ఒడిదుడుకులు ఎదుర్కొని తెలుగుదేశం నిలిచిందని అన్నారు. వేలాది మంది బీసీలకు స్థానిక సంస్థల్లో జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచులుగా అవకాశం కల్పించిన ఘనత టిడిపిదేనని అన్నారు. ఐదేళ్లు ప్రజలను మోసం చేసి మళ్లీ బూటకపు హామీలతో మోసం చేసేందుకు జగన్ మోహన్‌రెడ్డి బస్సు యాత్రతో వస్తున్నాడని అన్నారు. ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి నిలువునా మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని కోరారు. బీసీల అభ్యున్నతికి టిడిపి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తుందన్నారు. రూ.లక్ష కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని అన్నారు. జూలై 1న ప్రతి ఒక్కరికి పెంచిన పెన్షన్‌తో కలిపి రూ.7వేలు అందజేస్తామని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో చంద్రబాబు నిలబడేందుకు నీడలేని రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఐదేళ్లలో ఒక అద్భుత రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఉద్యోగులకు ఒకటో తారీకున జీతాలు ఇచ్చి 42శాతం ఫిట్మెంట్ అందజేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు. అన్నదాతలకు రూ.50వేల రుణమాఫీ అందజేసి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు సబ్సిడీతో పథకాలు అందించారని గుర్తు చేశారు. ఇంకొల్లులో ఆటోనగర్ నిర్మాణానికి అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటా మన్నారు. ఈనెల 22న జరిగే తన నామినేషన్ మహెూత్సవంకు ప్రజలందరూ తరలివచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ముందుచూపు, సమర్థ నాయకత్వం కలిగిన టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డాక్టర్ బోడాల శ్యాం సుందర్, మాజీ జడ్‌పిటిసి వీరగంధం ఆంజనేయులు, గుంజి వెంకట్రావు, ఎంపిటిసి షేక్ హాయేషా బుడే, షేక్ రఫి, వలేరు మార్కు, వెంకట్రావు, శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

పర్చూరు : ఉప్పుటూరులోని పోలేరమ్మ ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్న ఎంఎల్ఎ ఏలూరు సాంబశివరావును ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

వైసిపితోనే సంక్షేమం : రాంబాబు

ప్రజాశక్తి - పొదిలి



ఎన్నికల ప్రచారంలో అన్న రాంబాబు

ప్రజా సంక్షేమం కోసం జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేద్దామని వైసిపి అభ్యర్థి అన్నా వెంకట రాంబాబు కోరారు. మండలంలోని బుచ్చనపాలెంలో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయనకు వైసిపీ రెడ్డి జెఎసి డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి, రాంబాబు స్వాగతం పలికారు. అన్నవరం వరకు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొత్తపులి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో గడప గడప తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. వచ్చే నెల 13న జరిగే ఎన్నికల్లో ఎంఎల్ఎగా తనను, ఒంగోలు ఎంపిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండలంలోని తల్లమల్ల, ఏలూరు, ఉప్పలపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, గోలమారి చెన్నారెడ్డి, కలం సుబ్బారెడ్డి, జి శ్రీను, గుజ్జుల రమణారెడ్డి, దుగ్గంపూడి శ్రీనివాసరెడ్డి, పేరం సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీపీ జడ్పిటిసిలు కోవెలకుంట్ల నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, సారికం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కందుల సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మార్కాపురం



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందుల

టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో తర్లుపాడు మండలంలోని జంగంరెడ్డిపల్లి, లింగారెడ్డి కాలనీ చెందిన 50కుటుంబాలు టిడిపిలో బుధవారం చేరారు. మాజీ ఎంపీటీసీ మేకల అచ్చయ్య, మేకల చిట్టిబాబు, బండారు దేవదాసు, బండారు ఆంథోని, పుప్పాల సుధాకర్, ముక్కెర బాబు తదితరులు చేరారు. గత ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసిన పాపానికి వైసిపి నాయకులు తమకు ఒరగపెట్టిందేమీ లేదని పేర్కొన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు సబ్సిడీ రుణాలు, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా కాలనీల్లో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమ కాలనీలో ఒక తట్ట మట్టి కూడా పోయలేదని వాపోయారు. కందుల నారాయణరెడ్డితోనే ప్రత్యేక జిల్లా సాధ్యమని భావించి తాము టిడిపిలో చేరుతున్నట్లు చెప్పారు.

నేడు 'బూచేపల్లి' నామినేషన్

ప్రజాశక్తి-దర్శి



వైసిపి దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను గురువారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. తొలుత స్థానిక దద్దానమ్మగుడి వద్ద నుంచి తహాశీల్దారు కార్యాలయం వరకూ వైసీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహిస్తారన్నారు. 11 గంటలకు తహాశీల్దారు కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. తన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ తాళ్లూరు మండల పరిధిలోని బొద్దుకురపాడు, లక్కవరం, తూర్పు గంగవరం, మాధవరం, తాళ్లూరు, శివరాం పురం, కొర్రపాటివారి పాలెం గ్రామాల్లో డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి బుధవారం ప్రచారం చేశారు. సాయంత్రం విఠలాపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి సతీమణి నందిని ఈ ప్రచారంలో పాల్గొన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక పీట వేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం : గొట్టిపాటి

ప్రజాశక్తి-దర్శి



టిడిపిలో చేరిన వారితో గొట్టిపాటి లక్ష్మి

గ్రామాభివృద్ధే టిడిపి ధ్యేయమని ఆ పార్టీ దర్శి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. తాళ్లూరు మండలం రాజా నగరం పంచాయతీ పరిధిలోని మల్కాపురం, రాజానగరంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలిపారు. వైసిపి ఐదేళ్ల పాలనలో గ్రామాభివృద్ధి జరగలేదన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గొట్టిపాటి లక్ష్మిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లలిత సాగర్, టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, రమేష్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ముండ్లమూరు మండలం వేంపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మేదరమెట్ల కొండలరావు ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్ వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో గండి సుందర్‌రావు, జాన్, కోటయ్య, బెంజిమెన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు శ్రీనివాసరావు, న్యాయవాది రంగా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన వారితో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-దర్శి

తాపీ మేస్త్రి బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి దర్శినియోజక వర్గ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో 25 కుటుంబాల వారు బుధవారం వైసిపిలో చేరారు. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిలో చేరిన వారిలో చల్లా శ్రీను, చల్లా శివ, రేవూరి సైమన్, చందూరి వీరాంజనేయులు, చల్లా అంజయ్య, వై.బాలు, చంటి, లాలు, శ్రీరామ్, మహేష్, ప్రసాద్, అంజి, మీరావలి, కన్నా, సన్నీ తదితరులు ఉన్నారు. అదే విధంగా వివిధ గ్రామాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



టిడిపిలో చేరిన వారితో డాక్టర్ ఉగ్ర

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి -కనిగిరి

కనిరిగి మండలం తుమ్మకుంటకు చెందిన 12 కుటుంబాల వారు,కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని భూతంవారిపల్లికి చెందిన మరో 12 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వెనుకబడిన తనను ఆదరిస్తే కనిగిరి ప్రాంత అభివద్ధికి కషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, కన్వీనర్ పిజ్జాల శ్రీనివాసరెడ్డి, నాయకులు కుందూరు తిరుపతిరెడ్డి, ముచ్చుమారి చెంచిరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి వెంకటరెడ్డితదితరులు పాల్గొన్నారు.

కాపులకు అండగా ఉంటా : ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి



డాక్టర్ ఉగ్రను సన్మానిస్తున్న నాయకులు

కాపులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి పరిష్కారానికి కషి చేస్తానని టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు.కాపు సంఘం నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రామయ్య నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి కాపుల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కనిగిరిలో కాపు సంక్షేమ భవనం నిర్మాణానికి కషి చేస్తానని తెలిపారు. అవసరమైతే తన సొంత నిధులతో కాపు సంక్షేమ భవన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం కాపు సంఘం నాయకులు డాక్టర్ ఉగ్రను సత్కరించి తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పిడుగు బాబూరావు, పారిశ్రామికవేత్త వాకా సత్యనారాయణ, జనసేన ఇన్‌ఛార్జి వరికూటి నాగరాజు, బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, కాపు సంఘ నాయకులు కొట్టే నాగ ప్రసాద్, ఎల్‌విఆర్, మామిడాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి కల నెరవేరింది

యుపిఎస్‌సి 504వ ర్యాంకర్ రాహూల్ కుమార్

ప్రజాశక్తి-పిసిపల్లి



తన చిన్ననాటి కల నెరవేరిందని, సమాజానికి సేవ చేస్తానని యుపిఎస్‌సి 504వ ర్యాంకర్ వంగేపురం రాహుల్ తెలిపారు. మండల పరిధిలోని ముద్దపాడు సచివాలయంలో పశువైద్య సహాయకుడిగా పని చేస్తున్న రత్నకుమార్, వయోలారాణి దంపతుల కుమారుడు రాహుల్‌కుమార్ కనిగిరి లోని సెయింట్ జోసఫ్ స్కూల్‌లో3వ తరగతి వరకూ చదివాడు. 10వ తరగతి కనిగిరి ప్రగతి పాఠశాలలో పూర్తి చేశాడు. ఇంటర్ నెల్లూరు నారాయణ, బిటెక్ కాకినాడలో పూర్తి చేశాడు. చిన్నప్పటి నుంచి రాహుల్ పేదల మధ్య సహజీవనం చేసేవాడు. వారితో కలిసి మెలిసి ఉండేవారు. ప్రభుత్వం అనేక చట్టాలు చేసినప్పటికీ అవి పేదలదరికీ చేయడంలో కొంత లోపం ఉందని రాహుల్ తెలిపారు. తాను కలెక్టర్‌ను అయితే పని చేసే చోట ప్రజలతో మమేకమై చట్ట సద్వినియోగం అయ్యేలా చూస్తామని తెలిపారు. 504వ ర్యాంకు సాధించిన రాహుల్‌కు పిసిపల్లి పశువైద్యుడు డాక్టర్ పేరయ్య, ఇఒఆర్‌డి డి.నాగమల్లేశ్వరి, సిఐటియు నాయకుడు మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు బడుగు జనార్ధన్ అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న దేవేండ్ల తిరుపతయ్య

వైసిపిని ఓడించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని ఓడించేందుకు రాష్ట్రంలోని వడ్డెర్లంతా ఐక్యంగా పోరాడాలని టిడిపి టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి దేవేండ్ల తిరుపతయ్య తెలిపారు. స్థానిక టిడిపి కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం నిత్యం వడ్డెర్లపై దాడులు చేయిస్తూ అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. విజయవాడలో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై వడ్డెర సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు గులకరాయితో దాడి చేశారని, ఎలాంటి ఆధారాలు చూపించకుండా వడ్డెర్లను అక్రమంగా నిర్బంధించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బి.వెంకయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బత్తుల వెంకటాద్రి, చావా శేఖర్, కోనంగి వెంకటకొండయ్య, ధనికుల నాగరాజు, తోట చిన్న తదితరులు పాల్గొన్నారు.

అందరూ కలిసికట్టుగా పనిచేయాలి

వైసిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి దద్దాల నారాయణ

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని వైసిపి కనిగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ ఛైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కోరారు. మండల పరిధిలోని శీలవారిపల్లె లోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావును దద్దాల నారాయణ యాదవ్, చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, విజయ అవకాశాలపై సమీక్షించారు. ప్రభుత్వ పథకాల వల్ల పొందిన లబ్ధి గురించి ప్రజలకు వివరించడం ద్వారా అధిక మెజార్టీ సాధించేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం.ప్రసాద్ రెడ్డి, కదిరి పార్థసారధి, ఎంపిపి మూడమాంచు వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, కనిగిరి జడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి, నాయకులు పాలుగుల్ల మల్లికార్జున రెడ్డి, సిద్దు రమణారెడ్డి, మేకల బాలు, వైసిపి మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, యూత్ అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, చోడా రవిచంద్ర రెడ్డి, వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు షేక్ బుజ్జి, షేక్ గౌస్, బోట్ల చిరంజీవి, పులిమి ఆదినారాయణ, చల్లా రాఘవులు, మన్నెపల్లి పెద్దన్న, దుద్దుకూరి శ్రీనివాసులు, మిరియం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాతోనే రాష్ట్రాభివృద్ధి : విమలక్క

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



మాట్లాడుతున్న విమలక్క

ప్రత్యేక హోదాతోనే రాష్ట్రాభివద్ధి సాధ్యమని అరుణోదయ సాంస్కృతిక సంఘం గౌరవాధ్యక్షురాలు విమలక్క తెలిపారు. నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా ప్రకటించాలని, ప్రజా ఎజెండాను చాటుతూ నెల్లూరు నుంచి శ్రీకాకుళం వరకూ కార్మిక సంఘాల సమైక్య ఆధ్వర్యంలో చేపట్టిన జన చైతన్య యాత్ర బుధవారం ఉప్పుగుండూరు చేరింది. తొలుత గ్రంథాలయం సెంటర్‌లో ఉన్న మాజీ సర్పంచి కామ్రేడ్ మాదాసు కష్ణమూర్తి విగ్రహానికి విమలక్క, కార్మిక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కరీం, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్ణాకుల వీరాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ 21 రోజుల పాటు జనచైతన్య యాత్ర సాగుతుందన్నారు. కండలేరు ముంపు గ్రామాలు, పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గామాలు, దళితుల హత్యాకాండ జరిగిన కారంచేడు ,చుండూరు సందర్శనతో పాటు విశాఖ ఉక్కు కార్మికులకు సంఘీభావం తెలుపుతూ ఈ యాత్ర సాగుతుందన్నారు ప్రజావ్యతిరేక విధానాలను ఆవలంబిస్తున్న బిజెపికి రాష్ట్రంలో టిడిపి, జనసేన, వైసిపి వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. ఈ సందర్భంగా విమలక్క బృందం ప్రజా సమస్యలపై ఆలపించిన గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు గంగా భవాని, భాస్కర్, రమేష్, పెంచలన్న, అరుణోదయ రాష్ట్ర నాయకులు మల్సూర్, డక్కలి కష్ణ, సుధాకర్, రమేష్, లింగన్న, రామన్న, అరుంధతి, రాజి తదితరులు పాల్గొన్నారు.

వైపాలెంలో భానుడి భగభగ

- ఎండ ధాటికి విలవిల్లాడుతున్న ప్రజలు
- కానరాని చలివేంద్రాలు
- లభించని ఉపశమనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం ప్రాంతంలో ఎండలు మండుతున్నాయి. ఉదయం 9 గంటలకే ఎండ సుర్రుమంటూ దూసుకొస్తోంది. మధ్యాహ్నం బయట ఎవరూ తిరగలేని పరిస్థితి. నిప్పులు కక్కే ఎండలకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బుధవారం యర్రగొండపాలెంలో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. యర్రగొండపాలెం పట్టణంలో ప్రతి సంవత్సరం దాతలు చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు. ఈ ఏడాది వేసవిలో ఇప్పటి వరకు ఎవరూ చలివేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు దాహంతో అలమటిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు వడదెబ్బకు గురవుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంటున్నారు.

శీతల పానియాల వైపు పరుగులు

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన దుకాణాలు గతంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలతో కిక్కిరిసిపోయేవి. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రాంతాలు ఉదయం 12 గంటలకే నిర్మానుష్యంగా మారుతున్నాయి. అయితే ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానియాల దుకాణాల వైపు పరుగులు తీస్తున్నారు. మజ్జిగ, పండ్ల రసాలు, చెరుకురసం, కొబ్బరి బోండాలు తీసుకునేందుకు వ్యాపార దుకాణాల ముందు వాలిపోతున్నారు. ఇంట్లో ఎండ సెగల నుంచి ఉపశమనం పొందేందుకు కూలర్లు, ఫ్రిజ్‌లు కొనుగోలు చేస్తున్నారు.



ఎండ ధాటికి నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి

ఎండల తీవ్రతపై ముందు జాగ్రత్తలు..

వేసవిలో వడదెబ్బ నుంచి రక్షించుకోవడానికి ప్రతిఒక్కరూ చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. తలనొప్పి, కండరాలు పట్టేయడం, వికారం, కళ్లు తిగడం, వాంతులు చేసుకోవడం లక్షణాలు కనిపిస్తే వడదెబ్బ తగిలినట్లు నిర్ధారించుకోవాలని, వడదెబ్బ తగిలినట్లు గుర్తిస్తే నీటిలో ఓఆర్‌ఎస్ పొడిని కలిపి తాగాలని, అది దొరకని పరిస్థితుల్లో నీటిలో కొంచెం ఉప్పు, పంచదార కలుపుకొని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. వీలైనంత వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో ఎక్కువ సమయం తిరగరాదని, ఇళ్లు, లేదా చల్లని గాలి వీచే నీడనిచ్చే ప్రాంతాల్లో ఉండాలని అన్నారు. విధిగా 5 నుంచి 6 లీటర్ల వరకు నీటిని తాగాలని, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండలో ప్రయాణం చేయకూడదని, తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సివస్తే గొడుగు పట్టుకొని వెళ్లాలి. ఎవరైనా వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్తే ఆ వ్యక్తికి నీరు తాగించకుండా వీలైనంత త్వరగా ఆస్పత్రికి తరలించి వైద్యులచే చికిత్స చేయించాలి. వడదెబ్బ నుంచి కోలుకునేవరకు వైద్యుల సలహాల మేరకు నడుచుకోవాలని ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కృష్ణారెడ్డి సూచించారు.



ఇంటింటి ప్రచారంలో కల్పనారెడ్డి

వైసీపీతోనే పేదలకు సంక్షేమం

ప్రజాశక్తి-గిద్దలూరు

పేదలు బాగు పడాలంటే తిరిగి వైసీపీ అధికారంలోకి రావాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి అన్నారు. ఆమె పట్టణంలోని 6వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కొనసాగాలంటే మరొకసారి వైసీపీ అధికారంలోకి రావాలని అన్నారు. గడప గడపకూ సంక్షేమ పథకాలు అందించింది వైసిపి ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. గత 50 సంవత్సరాలుగా మా కుందురు కుటుంబం మార్కాపురం నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని తెలిపారు. అలాగే గిద్దలూరు ప్రజలు ఆదరిస్తే గిద్దలూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ ప్రచారంలో బాదం వెంకటేశ్వర్లు, బాదం గోపాల్, గర్రె సుబ్బారావు, పెండ్యాల హనుమంత కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరినవారితో కృష్ణ మోహన్‌రెడ్డి

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలం, కొమ్మునూరు పంచాయతీ, వేములపాడు గ్రామానికి చెందిన సంగనా శివారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని 20 కుటుంబాలు బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి సోదరుడు కుందురు కృష్ణ మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్‌రెడ్డి వారికి వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని యర్రగొండపాలెం అగ్ని మాపక అధికారి జీవీ రవి తెలిపారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని పెట్రోల్ బంకులలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ రవి మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగే సమయంలో ప్రజలు ఎలా స్పందించాలో ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక సిబ్బంది వి వెంకటేశ్వర్లు, సిహెచ్‌వి రవిబాబు, పికె నాయక్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బూదాల అజితారావు

బొమ్మలాపురంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: మండలంలోని బొమ్మలాపురం గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బూదాల అజితారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు. జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రిహానాబాను, కాంగ్రెస్ నాయకులు జబ్బార్, మస్తాన్, ఖాసింవలి, కొండయ్య, రాజయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేపు 'కుందురు' నామినేషన్

ప్రజాశక్తి-గిద్దలూరు



కుందురు నాగార్జునరెడ్డి


గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 19వ తేదీ శుక్రవారం గిద్దలూరులో ఆయన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 19వ శుక్రవారం పట్టణంలోని రాచర్ల గేట్ సెంటర్ లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నామినేషన్ దాఖలు చేయడానికి ర్యాలీగా వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. కావున నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్: సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్‌బాషా ఆధ్వర్యంలో ఒంగోలు, కర్నూల్‌రోడ్‌లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మజ్జిగ చలివేంద్రాన్ని సర్దార్ షహనాజ్ దంపతుల కుమార్తె చిరంజీవి మహీదీయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి సర్దార్ బాషా మాట్లాడుతూ శ్రీరామనవమి రోజున మజ్జిగ చలివేంద్రం ప్రారంభించామని, ప్రవాస భారతీయురాలు శిల్ప రాఘవేంద్ర సహకారంతో ఈరోజు మజ్జిగతో పాటు పానకం వడపప్పు ప్రజలకు అందించామని అన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, ట్రస్ట్ చైర్ పర్సన్ షహనాజ్, జనసేన నాయకులు శ్రీనివాసరావు, మేడిశెట్టి సుబ్బారావు (సుబ్బు), సయ్యద్ ఇమ్రాన్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తున్న చిన్నారి మహీదీయ



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

సంక్షేమ పథకాల రథసారథి జగన్

వైసీపీ వైపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సంక్షేమ పథకాల రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని, ప్రజలను యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్య నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపారని అన్నారు. సంక్షేమ పాలనలో జగన్ సరికొత్త ఒరవడిని సృష్టించారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వెనుకడుగు వేయని ఏకైక నాయకుడు జగన్ అని కితాబునిచ్చారు. రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఇలాగే సంక్షేమ పథకాలు రావాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసీపీ మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, నాయకులు నర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేష్‌కు 30 కుటుంబాల మద్దతు

ప్రజాశక్తి-చీరాల



కరణం వెంకటేష్‌కు మద్దతు తెలుపుతున్న మహిళలు

నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తూ ప్రశాంత వాతావరణంలో పరిపాలన అందించేందుకు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరణం వెంకటేష్‌కు తమ పూర్తి మద్దతు అందిస్తున్నామని థామస్‌పేట మహిళలు అన్నారు. బుధవారం పట్టణంలోని థామస్ పేటకు చెందిన దాసరి రూపసుమ సమక్షంలో పట్టణ అధ్యక్షుడు కోండ్రు బాబ్జి ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి 30 కుటుంబాలు కరణం వెంకటేష్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. ఈ సందర్భంగా జరగనున్న ఎన్నికలలో వెంకటేష్ గెలుపునకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని 32వ వార్డు స్థానిక మహిళలు, వార్డు కౌన్సిలర్ గొట్టిపాటి ఎబినేజర్ ఆధ్వర్యంలో కరణం వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారి సంపూర్ణ మద్దతును తెలియజేశారు.



డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి

డాక్టర్ సర్వేపల్లికి నివాళి

ప్రజాశక్తి - బాపట్ల

భారతీయ తత్వశాస్త్ర విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 30వ వర్ధంతి సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద సర్వేపల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ రాష్ట్రపతి పీఠాన్ని అధిష్టించి, భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని అన్నారు. అజరామరమైన గ్రంథాలు ఆయన రచించారని అన్నారు. భారతరత్న పురస్కారాన్ని అందుకొని, ఉపాధ్యాయులకు ఎనలేని ఖ్యాతిని ఆర్జించి పెట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి అత్యున్నత స్థానానికి చేరుకోవ డంలో ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనదని అన్నారు. యునెస్కో అధ్యక్షుడిగా పని చేసి దేశ ఖ్యాతిని దశదిశలా చాటారని అన్నారు. బాపట్ల వ్యక్తికి తన కుమా ర్తెను ఇచ్చి వివాహం జరిపించి బాపట్ల వియ్యంకుడిగా కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు జె.మ్రుద్ బాషా, భాస్కరరావు, హనుమంజి, సుబ్బారావు, లక్ష్మి పాల్గొన్నారు.



చిందరవందర పడిన దుస్తులు

రైలుపేటలో దొంగల హల్‌చల్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలు రైలుపేట దళితవాడలో బుధవారం పట్టపగలే గుర్తు తెలియని దుండగులు చోరీకి యత్నం చేసిన ఘటన చోటు చేసుకుంది. బాధితుడు మానికల తిరపతయ్య కథనం ప్రకారం తాను ప్రతిరోజు ఇనుము బేరం చేసుకుంటూ వివిధ గ్రామాలకు వెళ్లి పాత ఇనుము కొనుగోలు చేసు కుని దానిని అమ్ముకొని జీవనం సాగిస్తూ ఉంటానని, దీనిలో భాగంగా బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల మధ్య తాను కొనుగోలు చేసుకున్న ఇనుమును శుభ్రపరచుకునేందుకు బయటకు వెళ్లినట్లు తెలిపాడు. ఆ సమయంలో తన ఇంటికి ఉన్న తలుపు గడియ పక్కనే ఉన్న పలుగు తీసుకొని పగలు కొట్టి ఇంటిలోకి ప్రవేశించి బీరువాను కూడా పగలు కొట్టి బట్టలు చిందరవందర చేసి బీరువాలో ఉన్న రూ.2వేల నగదు, ఇనుమును కటింగ్ చేసే మిషన్‌ను దుండగులు దొంగిలించినట్లు పేర్కొన్నాడు. పొట్టకూటి కోసం కూలి పనికి వెళ్లి తిరిగి వచ్చే సమయానికి ఇలాంటి ఘటన జరగడం తనను కలిచివేసిందని బాధితుడు వాపోయాడు. ఈ విషయంపై ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ చోరీ సంఘటన తమ దృష్టికి రాలేదని, ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

హైదరాబాద్ హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఛైర్మన్ కుమారి హిమజరెడ్డి స్నేహితురాలు లక్కినేని లక్ష్మి ద్వారా మండలంలోని నూతలపాడు ఆశ్రయ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు నూతన దుస్తులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు, యాజమాన్యం, హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఛైర్మన్ హిమజరెడ్డి, లక్కినేని లక్ష్మీకి ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి, సాయి ధన్యవాదాలు తెలిపారు.

ఉర్దూ విద్యార్థులకు అభినందన సభ

ప్రజాశక్తి - రేపల్లె

2024 మార్చిలో జరిగిన సీనియర్ ఇంటర్ ఫలితాల్లో వివిధ కళాశాల్లో ఉర్దూ చదువుతున్న 10మంది విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 100కు 99మార్కులు సాధిం చిన సందర్భంగా స్థానిక సాయి డిగ్రీ కళాశాలలో అభిన దన సభ బుధవారం నిర్వహించారు. అహ్మదీయ ఎడ్యు కేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ సెక్రెటరీ సయ్యద్ తాహేర్ అహ్మద్ మాట్లాడుతూ ఇంటర్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ తీసుకొని ప్రతిభ చాటి స్టేట్ ఫస్ట్ వచ్చిన 10మంది విద్యా ర్థులను అభినందించారు. 100కు 99 మార్కులు పొంది న జెఎల్‌బి కాలేజీకి చెందిన షేక్ సానియా, ఎండి దిల్ నాజ్, షేక్ బాజీ మా, షేక్ కరిష్మా, షేక్ రేష్మ, షేక్ నజ్మా, హాజర, షేక్ కరిష్మా ముస్కర్, షేక్ ముజీ బున్నిసా, విశాఖ కాలేజీకి చెందిన ఆదిలా, హమీదా, ఆయేషా, షేక్ ఇర్ఫాన్ లను అభినందించారు. గత 15ఏళ్లుగా వివిధ కళాశాలల్లో ఉర్దూ అధ్యాపకునిగా పనిచేస్తున్న సయ్యద్ అక్బర్ సెకండ్



ఉర్దూ విద్యార్థులకు అభినందనలు

లాంగ్వేజ్ ఉర్దూ తీసుకొని ప్రోత్సహిస్తు అంకితభావంతో పనిచేస్తు ఉర్దూ ఉపాధ్యాయుడిని విద్యార్థుల తల్లి దండ్రులు, అధ్యాపకులు, అహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్, వివిధ విద్యా సంస్థల అధ్యాపకులు అభినందించారు. సాయి డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమైక్య ప్రధాన కార్యదర్శి రాచాబత్తుని శ్రీనివాసరావు, ఉర్దూ ఉపాధ్యాయుడు అక్బర్ పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీన

ప్రజాశక్తి - మార్టూరుపురం

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించారు. అభ్యర్థితోపాటు ప్రతిపాదిత ఓటర్లను మాత్రమే నామినేషన్ దాఖలు కౌంటర్ వద్దకు అనుమతించ నున్నట్లు చెప్పారు. సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి 100 మీటర్ల దూరం వరకు ఆంక్షలు ఉంటాయని అన్నారు. ఎలాంటి వాహనం కానీ, వ్యక్తులు కానీ గుంపులుగా ఉండేందుకు అవకాశం లేదని అన్నారు. అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా బల ప్రదర్శన ఉంటాయని, దానికి తగిన విధంగా పోలీస్ బందోబస్తు



ఆర్‌డిఒ హేలాషారోన్

ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థుల ర్యాలీ మార్గాల్లో చిరు వ్యాపారాలను వెనక్కి సర్దుబాటు చేశారు.

రేపల్లె : సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ హెల షారోన్ తెలిపారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డారు. నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. 18నుండి 25వరకు నామినేషన్లు స్వీకరిస్తు న్నట్లు తెలిపారు. 21న ఆదివారం కావడంతో నామి నేషన్లకు విరామం ఉన్నట్లు చెప్పారు. అసెంబ్లీ అభ్యర్థులు రూ.10వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని అన్నారు. నామినేషన్ వేయడానికి ఆర్వోల వద్దకు వచ్చే అభ్యర్థి తన తోపాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుం దని అన్నారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3వరకు అభ్యర్థుల నామి నేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ సమయంలో ఆర్ఒ కార్యాలయం వద్ద వీడియోలు, సీసీ కెమెరాల నిఘా ఉంటుం దని అన్నారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి తనను బలపరిచే అభ్యర్థి పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించు కోవాలని అన్నారు. సమయం గడిచిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లో నామి నేషన్లను తీసుకోమని అన్నారు.

రాష్ట్రంలో యువతకు ఉపాధి ఎక్కడ?

ప్రజాశక్తి - ఇంకొల్లు

సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి చదువులు పూర్తిచేసిన యువతీ, యువకులు ఉద్యోగ అవకాశాలు లేక విలవిల లాడుతూ ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాల్లోని బెంగళూరు, హైదరాబాద్, మద్రాసు వంటి పట్టణాలకు వలస వెళ్తున్నారని జనసేన అధికార ప్రతినిధి రాయపాటి అరుణ అన్నారు. యువత మేలుకో ర్యాలీలో ఆమె మాట్లాడారు. చెరువు కట్ట వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువతీ యువకులను ఉద్దేశించి మాట్లాడారు. బూటకపు మాటలు చెబుతూ ఐదేళ్ల కాలం వెళ్లబుచ్చారని అన్నారు. ఒక ఛాన్స్ అంటూ అప్పట్లో యువతకు ముద్దులు పెట్టి నేడు పిడుగుద్దులు గుద్దాడని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసాడని,



జనసేన అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

యువతను గంజాయి, మద్యం బానిసలుగా మార్చారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతోపాటు వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జనసేన ఇంచార్జ్ వడ్లమూడి విజయకుమార్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నాయుడువారిపాలెం సర్పంచి

ప్రజాశక్తి -కారంచేడు

మండలంలోని నాయుడువారిపాలెం వైసిపి సర్పంచ్ గుమ్మడి సీతామాలక్ష్మి ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో బుధవారం చేరారు. ఆమెతోపాటు పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ ఏలూరి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచి భర్త గుమ్మడి రామ్మోహనరావు, నాయుడు సుబ్బారావు, జరుగుల జయప్రకాష్, రాధా లక్ష్మీ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.



ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి సర్పంచి

ముందుగా స్వర్ణ గ్రామంలో ఇటీవల కాలు ఆపరేషన్ చేయించుకున్న టిడిపి నాయకులు మాలెంపాటి చిన్న నారాయణను ఎంఎల్ఎ ఏలూరి పరామర్శించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీహరి, గొనసపూడి టిడిపి నాయకులు శ్రీనివాసరావు, టిడిపి చిన్నగంజాం మండలం అధ్యక్షులు పోద వీరయ్య పాల్గొన్నారు.



అవగాహనకల్పిస్తున్న ఫైర్‌అధికారి

అగ్నిప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి - బాపట్ల

బహుళ అంతస్తుల్లో మహిళలు అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి వై వెంకటేశ్వర్లు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని మువ్వా జ్యోతి రెసిడెన్సీలో గృహిణులకు అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు అవగాహన బుధవారం కల్పించారు. మహిళలు గ్యాస్‌తో వంట చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అగ్ని ప్రమాదాల నివారణను సూచిస్తూ ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న తహశీల్దారు రవీంద్ర బాబు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - రేపల్లె

వేసవి తాపాన్ని తీర్చి ప్రజలకు తాగునీరు అందించేందుకు చలివేంద్రాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని తహశీల్దారు రవీంద్ర బాబు అన్నారు. తహశీల్దారు కార్యాలయ ప్రాంగణంలో పూర్ణ కలర్ జిరాక్స్ మిత్ర మండలి సభ్యులు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవిలో వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం తాగునీటిని ఏర్పాటు చేయడం మంచిదేనని అన్నారు. పూర్ణను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు వివిధ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు.



ఓటర్లకు అభివాదం చేస్తున్న నక్కా అఖిలేష్

ఎన్నికల ప్రచారంలో అఖిలేష్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన తనయుడు నక్క అఖిలేష్ బుధవారం ఓలేరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను కలి శారు. రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రూపొందించిన ఆరు సూపర్ పథకాల గురించి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి కొరవడిందని అన్నారు. నిరుద్యోగత పెరిగి పోయిందని అన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా జగన్మో హన్‌రెడ్డి తయారు చేశాడని అన్నారు. దీని నుండి ప్రజల ను కాపాడటానికి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్ను కోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థి నక్క ఆనందబాబు, బాపట్ల ఎంపి అభ్యర్థి కృష్ణ ప్రసాదను గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిజెపితో పొత్తును జీర్ణించుకోలేక..

నిద్ర లేని రాత్రులు గడిపా..

- టిడిపికి రాజీనామా చేస్తున్నా..
- రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కరిముల్లా


కరిముల్లా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తును జీర్ణించుకోలేక నిద్ర లేని రాత్రులు గడిపానని, మతతత్వ బిజెపి జెండాను మోయటం ఇష్టం లేకనే టిడిపి ప్రాథమిక సభ్యత్వానికి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలుగు యువత జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా తెలిపారు. స్థానిక హోటల్ కెబి కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో షేక్ కరిముల్లా మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి పాలు పార్టీల్లో వివిధ హోదాలలో ఉద్యమాలు నిర్వహించానన్నారు. 2005 నుంచి ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్నట్లు తెలియజేశారు. 2014లో విభజిత ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం, ముస్లిం, మైనార్టీల అభ్యున్నతికి టిడిపి పాటు పడుతుందని భావించి పార్టీ కార్యక్రమాల్లో విస్తతంగా పాల్గొన్నానని తెలిపారు. టిడిపి హయాంలో నాలుగున్నర ఏళ్ల కాలంలో ఒక్క మైనారిటీ ఎమ్మెల్యేకు కూడా మంత్రి పదవి దక్కలేదన్నారు. 2019 ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజెపి హటావో దేశ్ బచావో నినాదంతో నిరసన తెలియజేశారన్నారు. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ నల్ల బెలూన్స్ ఎగురవేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేనతో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారని, తరువాత పరిణామాల నేపథ్యంలో మతతత్వ బిజెపితో పొత్తు పెట్టుకోవడానికి జీర్ణించుకోలేకపోయానన్నారు. పొత్తు విషయాన్ని జీర్ణించుకోలేక అనేక నిద్రలేని రాత్రులు గడిపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిజెపి కండువాను తన భుజంపై మోయడాన్ని ఇష్టం లేకనే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన శ్రేయోభిలాషులు ఆత్మబంధువులు, ముస్లిం పెద్దలతో చర్చించి రెండు మూడు రోజుల్లో తన రాజకీయ నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలియజేశారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేటి నుంచి 25వ తేదీ వరకు కొనసాగనుంది. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ అయినందున ఎస్సీ అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే స్వీకరిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో వేమూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయింది. ఇక్కడ ఎస్సీ అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే స్వీకరిస్తారు. నామినేషన్ వేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.25 వేలు డిపాజిట్ చేయవలసి ఉండగా, ఎస్సీ రిజర్వ్ అభ్యర్థులు 50 శాతమే డిపాజిట్ చేయవచ్చు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది. నామినేషన్ వేసే అభ్యర్థులు సాయంత్రం 3 గంటలలోగా ఆర్వో కార్యాలయంలో ఉంటే వారిని అనుమతిస్తారు. నామినేషన్ సమయంలో ఆర్వో కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు, వీడియోల నిఘా ఉంటుంది. ఈ నెల 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నామినేషన్ పత్రాలలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అభ్యర్థులు పూరించాల్సి ఉంటుంది. నామినేషన్ వేసే అభ్యర్థి పేరు ఓటర్ జాబితాలో ఉండాలి. ఫామ్-26 కింద అఫిడవిట్ సమర్పించాలి. మూడు నెలల క్రితం తీసిన ఫోటోలు, నాలుగు సెట్ల నామినేషన్ వేయవచ్చు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతిపాదించే అభ్యర్థులు ఫామ్-ఎ, ఫామ్-బి లను జతపరచాల్సి ఉంటుంది. కొత్త బ్యాంకు ఖాతా తెరిచిన ఆ ఖాతానే వినియోగించాలి. అభ్యర్థిపై క్రిమినల్ కేసులు నమోదై, అవి పెండింగ్ లో ఉండడం, లేదా శిక్ష పడి ఉంటే అలాంటి వాటిపై టీవీ ఛానల్స్, పత్రికలలో ప్రచురించాల్సి ఉంటుంది. నామినేషన్ల అనంతరం అభ్యర్థులు తమకు ఏజెంట్లు నియమించుకునే అవకాశం ఉంది.

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


తనిఖీలు చేస్తున్న పోలీసులు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటుచేసిన పలు చెక్పోస్టల వద్ద జిల్లా పోలీసు అధికారులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి అవకాశం ఉన్న అక్రమ మద్యం, నగదు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు చెక్పోస్టల వద్ద, అనుమానిత ప్రాంతాలలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం జిల్లా పరిధిలో ఉన్న చెక్పోస్టల వద్ద, అనుమానిత ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రధాన రహదారులు, కూడళ్ళ ద్వారా వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, గూడ్స్ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను పోలీస్ లు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలు, ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే బహుమతులు, ఇతర వస్తువులను సీజ్ చేస్తున్నారు. ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

మోడల్ ఎంసెట్‌ను జయప్రదం చేయండి

- పోటీ పరీక్షల నిపుణులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు
- 20న ఒంగోలులో పరీక్ష నిర్వహణ



మోడల్ ఎంసెట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను జయప్రదం చేయాలని పోటీ పరీక్షల నిపుణులు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మోడల్ ఎంసెట్ బ్రోచర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ, బ్రిలియంట్ కంప్యూటర్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 20న మోడల్ ఈఏపి సెట్‌ను బ్రిలియంట్ కంప్యూటర్ సెంటర్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ టెస్టులో పాల్గొనడం ద్వారా ఆన్‌లైన్ పరీక్షల పట్ల అవగాహన, ప్రిపరేషన్‌కు బాగా ఉపయోగపడుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేస్తూనే, మరోవైపు విద్యార్థులను చదువులను ప్రోత్సహిస్తూ, చదువులకు సహాయపడాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పరీక్షను ఉపయోగించుకోవాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వీరాంజనేయులు, గౌరవాధ్యక్షులు ఎస్.రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె. విజయ్, ఒంగోలు నగర కార్యదర్శి వీరాస్వామి పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న విజయ్‌కుమార్

మద్దిపాడులో బిఎన్ ప్రచారం

ప్రజాశక్తి-మద్దిపాడు

టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్‌బాబు ఆధ్వర్యంలో మద్దిపాడులో బుధవారం బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎన్ విజయ్‌కుమార్, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి బాబు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ వైసీపీ వార్డ్ మెంబర్ నూనె శ్రీనివాసరావు, వారి అనుచరులు 21 మంది జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఆడక స్వాములు, జనసేన నియోజకవర్గ ఇంచార్జి కందుకూరి బాబు, మాజీ సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు కడియాల రఘుబాబు పాల్గొన్నారు.

వైసిపిది అరాచక పాలన

టిడిపి చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య


మాట్లాడుతున్న ఎం.ఎం.కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

వైసిపి అరాచక పాలనకు విస్తుపోయిన రాష్ట్ర ప్రజలు చంద్రబాబు పాలనను కోరుకుంటున్నారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఎదురుచూస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజాగళం ఎన్నికల శంఖారావం మండలంలోని గవినివారిపాలెం పంచాయతీలోని కొత్తపాలెం, ఎలికెవారిపాలెం, మేకలవారి దిబ్బ, పుల్లాయపాలెం పోలేరమ్మ గుడి వద్ద గల రచ్చబండ తదితర ప్రాంతాలలో డాక్టర్ సజ్జా హేమలతతో కలసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపుతాయని అన్నారు. మద్యం ద్వారా జగన్ లక్ష కోట్లు లూటీ చేశారని, ప్రజలు అనారోగ్యం పాలయ్యారని అన్నారు. రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్నా, నియోజకవర్గాలు అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలి అన్నారు. ఎన్నికల సమయం వచ్చేసిందని, ప్రజలు అందరూ చైతన్యవంతులుగా ఆలోచించి సమర్థ పాలనను అందించే చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆయన కోరారు. ప్రచారంలో పార్టీ పరిశీలకులు ఎన్ ఉమామహేశ్వరరావు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే..

- ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నించండి
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి



మాట్లాడుతున్న ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ప్రజావ్యతిరేక విధానాలు, ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాలని, ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాటం సాగించాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి సోషల్ మీడియా వారియర్స్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించాల్సిన పాలకులు తనకేమీ పట్టనట్లు పేదల రక్త మాంసాలను పీల్చి పిప్పిచేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజలను చైతన్యం చేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలన్నారు. రాజధాని లేని రాష్ట్రం, గుంతల రోడ్లు, నీళ్ల లేక బీడు భూములుగా మారిన పంట పొలాలు, కల్తీ మద్యం, ఉద్యోగుల వేతనాల పరిస్థితి ప్రపంచానికి తెలిసేలా చేయాలన్నారు. ఒక నాయకుడి పట్ల అభిమానం, ఒక నాయకుడి ముందు చూపు, ఒక నాయకుడి సహాయ సహకారాలతో రాష్ట్ర భవిష్యత్తు మారనుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకునేందుకు ప్రజల్లో అవగాహన, చైతన్యం నింపాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం సమాజ శ్రేయస్సు కోసం సమన్వయంతో పని చేయాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే చివరి భూములకు సాగునీరు అందించేందుకు కాలువల ఆధునీకరణ యుద్ధ ప్రాతిపదికను చేపడతానని, వ్యవసాయంతో పాటు పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రచించినట్లు తెలిపారు.

ఏలూరిని అఖండ మెజారిటీతో గెలిపించాలి..

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ

ఎమ్మెల్యే ఏలూరికి అఖండ మెజారిటీనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. యూత్ పవర్, సోషల్ మీడియా పవర్ యువత చూపించాలన్నారు. సోషల్ మీడియా ఈ నెల రోజులు చేసే కష్టం రాష్ట్ర యువత భవిష్యత్తుకు ఫలితాన్ని ఇస్తుందన్నారు. తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.